ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు
- ఆసుపత్రుల్లో పండ్లు పంపిణీ

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 17: తెలంగాణ ఉద్యమ సారథి, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేయడంతో పాటు ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. పలుచోట్ల మొక్కలను నాటారు. ఆలయాల్లో పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై నాయకులు కేక్ కట్ చేశారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిశోర్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి ప్రకాశ్, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని 4వ వార్డు బేతస్థ మందిరంలో బేతస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

మేళ్లచెర్వు: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ డైరీని ఆవిష్కరించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూరిశెట్టి బసవయ్య, బోగాల బాలవెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పండిళ్లపల్లి శంకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని రఘునాథపాలెంలో వ్యవసాయ కూలీలు పంట పొలాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కొమ్ము కరుణ సైదులు తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట కేక్ కట్ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ ఎరెడ్ల సత్యనారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం నిర్వహించారు. సోమప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పార్టీ పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, సుదర్శన్, మాజీ ఎంపీపీ లకుమళ్ల జ్యోతిభిక్షం, మాజీ జడ్పీటీసీ అన్నపరెడ్డి నారాయణరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ అనంతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలో నిర్వహించిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిదిలోని బాలికల గురుకుల పాఠశాలలో మాజీ ఎంపీటీసీ కడియం స్వప్నవెంకటరెడ్డి పండ్లు పంపిణీ చేశారు.

చింతలపాలెం: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మధిర సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలో రైతులు మిర్చితో కేసీఆర్ పేరును ప్రదర్శించారు. మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, మాజీ మండలాధ్యక్షుడు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కోదాడ: టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎస్‌కే.నయీమ్, సీనియర్ నాయకుడు పైడిమర్రి సత్యబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానాలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.

మునగాల: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేశ్ కేక్ కట్ చేశారు.

కోదాడ రూరల్: పట్టణ పరిధి కోమరబండలో వృద్ధులు కేక్ కట్ చేశారు.

మోతె: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులుయాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా నాయకుడు ఏలూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, మండల నాయకులు నూకల యుగంధర్‌రెడ్డి, మిక్కిలినేని సతీశ్, యూత్ అధ్యక్షుడు జానీపాషా, మాజీ సర్పంచ్ గాంధీ పాల్గొన్నారు.

నడిగూడెం: మండలంలో నిర్వహించిన వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్: మండలంలోని కేటి అన్నారంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: సింగారెడ్డిపాలెం గ్రామంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. జిల్లా నాయకుడు మామిడి అంజయ్య, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్: కేసీఆర్ జన్మదిన వేడుకలను నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు తూడి నర్సింహారావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో వెలిశాల గ్రామంలోని ఎస్సారెస్పీ కాల్వ వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి గిరిజనులు హాజరై నృత్యాలు చేశారు. మాజీ ఎంపీపీ సతీశ్, మాజీ జడ్పీటీసీ దూపటి రవీందర్, మాజీ సర్పంచ్ ఆకుల వీరయ్య పాల్గొన్నారు.

నూతనకల్: మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. నాయకులు బత్తుల సాయిల్, జక్కి పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: మండలంలోని బూరుగడ్డ మాచవరం గ్రామంలో జరిగిన వేడుకల్లో నాయకులు షేక్ అలీ, మాడుగుల పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్‌లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్, సీనియర్ నాయకుడు కేఎల్ఎన్.రెడ్డి, బీఆర్ఎస్ కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: మండలంలో వేడుకల్లో మాజీ ఎంపీపీలు దొడ్డా సురేశ్‌బాబు, కొండా అన్నపూర్ణ, నాయకులు పాల్గొన్నారు.

నాగారం: మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు గుండగాని అంబయ్య, యారాల రాంరెడ్డి, మాజీ ఎంపీపీ కూరం మణివెంకన్న పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వర్ధమానుకోట శివాలయంలో మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

తుంగతుర్తి: కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దీపిక యుగంధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ బెజ్జెంకి శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల: మండలంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పోరాటం ఎనలేనిదని గుర్తు చేశారు.

గరిడేపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుకలో బీఆర్ఎస్ శ్రేణులు

తిరుమలగిరి : వెలిశాలలోని ఎస్సారెస్పీ కాల్వ వద్ద..

మేళ్లచెర్వు ప్రధాన రహదారిపై..

మునగాలలోని : కేక్ కట్ చేస్తున్న మండలాధ్యక్షుడు రమేశ్

చివ్వెంల: బండమీది చందుపట్లలో..

చిలుకూరులో కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

నూతనకల్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లిలో..

హుజూర్‌నగర్ రూరల్: బూరుగడ్డలో..

కోదాడ రూరల్ : కోమరబండలో..

అనంతగిరిలో..

నడిగూడెం: కేక్ కట్ చేస్తున్న మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి

హుజూర్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నాగారంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

మఠంపల్లిలో..


కోదాడ ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మద్దిరాల: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూర్.ఎస్: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకవీడులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి

సూర్యాపేటటౌన్: మినీ ట్యాంక్‌బండ్‌పై కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోతె: మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

సూర్యాపేట రూరల్: కేటీ అన్నారంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెన్‌పహాడ్: సింగారెడ్డిపాలెం డబుల్ బెడ్‌రూం సముదాయం వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు

నేరేడుచర్లలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చింతలపాలెం: కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

I, BASANI ESWARYA YUGENDRA KUMAR, S/o. Basani Sailu Eswarya (Old Name) R/o. H.No.6-3-579, Gandhinagar, Near Yadava Sangam, Nalgonda Town & District, Telangana State, I have changed my name as BASANI YUGENDHAR KUMAR S/o.Basani Eswaraiah. (New Name).

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి సమాచారానికి:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | భోనగిరి: 9182777638

లింగారెడ్డికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి

లింగారెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్, ఫిబ్రవరి 17: మండలంలోని ఏనుబాముల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, పబ్లిక్ క్లబ్ మాజీ సభ్యుడు గుద్దేటి లింగారెడ్డి (80) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మరణించారు. లింగారెడ్డి భౌతికకాయాన్ని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జూలకంటి జీవన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గంపల సుందర్, మట్టపల్లి గురువయ్య, లింగయ్య, తిప్పిరెడ్డి ఉపేందర్ రెడ్డి, సుధీర్, వెంకటరెడ్డి, జి.కాంతారెడ్డి, మల్లారెడ్డి, బొల్ల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం

నాగారం, ఫిబ్రవరి 17: మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు షేక్ మదర్ నాయనమ్మ షేక్ హుస్సేన్‌బీ మరణించగా, వారి కుటుంబానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల నాయకులు సోమవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మండల నాయకులు గుండగాని అంబయ్య, పొదిల రమేశ్, కూరం వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్, శాంతినగర్ మాజీ సర్పంచ్ షేక్ నాగుల్‌మీరా, మాజీ ఉప సర్పంచ్ పొదిల శ్రీను, బడేసాబ్, హుస్సేన్, కరీం, నజీర్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

'చలో విద్యుత్ సౌధ'ను జయప్రదం చేయాలి

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 17: రాష్ట్రంలోని 23 వేల మంది ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని కోరుతూ ఈ నెల 20వ తేదీన టీపీఏసీ (తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్) జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జేఏసీ రాష్ట్ర కో-చైర్మన్ చింత ఎల్లయ్య, జిల్లా చైర్మన్ మేడె మారయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో చలో విద్యుత్ సౌధ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఐటీఐ చేసిన ఆర్టిజన్లకు జేఎల్ఎం, జేపీఏ ఇవ్వాలని, డిగ్రీ, పీజీ చదివిన వారికి జూనియర్ అసిస్టెంట్, డిప్లొమా ఉన్నవారికి సబ్ ఇంజినీర్ పోస్ట్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వైస్ చైర్మన్ వెన్నమల్ల నరేందర్, సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడు ఎం.ఎ.రహమాన్, కన్వీనర్ దొమ్మటి మురహరి, రామస్వామి, రవీంద్రాచారి, ఎల్.రవి, జీవన్, శ్రీధర్, మల్లయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

జాతరలో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, ఫిబ్రవరి 17: పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తుల రద్దీ పెరుగుతున్నందున క్యూలైన్, మెట్ల ద్వారా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు. గుట్టపైన, పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని, భక్తులకు తాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో తమకు కేటాయించిన సెక్టార్లలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. విద్యుత్, మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులను దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవరావు, తాసీల్దార్లు శ్యామ్‌సుందర్‌రెడ్డి, కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. కాగా, అంతకుముందు పెద్దగట్టు లింగమంతుల స్వామిని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ పోలెబోయిన నర్సయ్యయాదవ్, పూజారులు కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికారు.